క్లుప్తంగా

కబడ్డీ పోటీలు ప్రారంభం

అర్వపల్లి : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని ఎస్ఐ ఇందనూరి మహేందర్‌నాథ్, స్థానిక శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం రాత్రి అర్వపల్లిలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, ధర్మకర్తలు లక్ష్మాజీ, జేరుపోతుల సోమయ్య, రేణుక, దిర్శనపు కృష్ణమూర్తి, పీడీ సోమయ్య, పీఈటీలు లింగాల రవి, ఎల్.సైదులు, రాగి అనిల్, మేకల సత్యనారాయణ, మహేష్, ఉపేందర్, నిర్వాహకులు కోటిప్రసాద్, సంపత్, మనోహర్, వేణుగోపాల్, శ్రీకాంత్, నాగరాజు, సిద్ధార్థ, మహేష్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాగులో బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామం నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా వస్తాకొండూర్ గ్రామానికి వెళ్లడానికి బిక్కేరు వాగులో చెక్ డ్యాం, దానిపై బ్రిడ్జి నిర్మాణం కోసం ఐబీ అధికారులు శనివారం బిక్కేరు వాగును పరిశీలించారు. నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన సభ్యుడు మందుల సామేల్ ఆదేశాల మేరకు వాగులో బ్రిడ్జి నిర్మాణం కోసం పరిశీలించినట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో ఇరిగేషన్ ఈఈ విజయ్‌కుమార్, డీఈ సత్యనారాయణ, ఏఈ అమర్ తదితరులు ఉన్నారు.

నీటిని విడుదల చేయాలి

నూతనకల్ : ఎస్సారెస్పీ కాల్వ ద్వారా గోదావరి జలాలను విడుదల చేసి పంటలను కాపాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని గునగంటి సత్యనారాయణగౌడ్ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, కునుకుంట్ల సైదులు, దేసోజు మధు, సామ నర్సిరెడ్డి, దశరథ, పిడమర్తి భరత్ పాల్గొన్నారు.

న్యూమిలీనియంలో 'ఫుడ్ ఫెస్ట్'


వంటలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని న్యూమిలీనియం హై స్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాల్తు లక్ష్మీశ్రీనివాస్, ప్రిన్సిపల్ బాలసుందర్, వైస్ ప్రిన్సిపల్ మహమ్మద్ జానీ పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి పథకాన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల విద్యుత్ ఏఈఈ ఎస్.మహేంద్రకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లును అందజేసి మాట్లాడారు. మండలంలో ఇప్పటి వరకు గృహజ్యోతి పథకం కింద 3,602 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. 200 యూనిట్ ఉచిత విద్యుత్ పథకం వినియోగదారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సబ్‌ఇంజనీర్ నజీర్, ఫోర్‌మెన్ కృష్ణారావు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, లైన్‌మెన్లు సమ్మయ్య, వీరభద్రం, సాగర్, వెంకట్‌రెడ్డి, జేఎల్‌ఎంలు విజయ్, శ్రీను, సత్తిరెడ్డి, కృష్ణ, అంజయ్య, బిల్లింగ్ సిబ్బంది నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

గృహ జ్యోతి పథకం అమలుపై హర్షం

తుంగతుర్తి : గృహ జ్యోతి పథకం కింద వినియోగదారులకు జీరో బిల్లులు రావడం పట్ల గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోర జలేందర్, జక్కుల లింగయాదవ్, బొల్లోజు జానకమ్మ, లైన్‌మెన్ సోమన్న, కట్ల వెంకన్న, ఎనగందుల మధుసూదన్, అక్కనపల్లి మల్లేష్, పంజాల హరీష్, పి. నాగేష్ పాల్గొన్నారు.


వినియోగదారులకు జీరో విద్యుత్ బిల్లు అందజేస్తున్న ఏఈఈ మహేంద్రకుమార్

తప్పుల సవరణకు సేవా కేంద్రాలు


నాగారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రం


మద్దిరాల ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ


అర్వపల్లిలో ప్రజాపాలన సేవాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ సందీప్‌కుమార్

నాగారం : ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తులు తప్పుగా ఉన్నట్లయితే వారిని సవరించేందుకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి.శోభారాణి మాట్లాడారు. ప్రజాపాలన గ్రామ సభల్లో అందించిన దరఖాస్తుల్లో తప్పులు ఉన్నట్లయితే వారు ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో సవరించుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కరెంటు సర్వీస్ నంబర్, గ్యాస్ కనెక్షన్ నంబర్, ఎల్‌పీజీ కస్టమర్ ఐడీ, మొబైల్ నంబర్‌లతో ప్రజాపాలన సేవా కేంద్రంలో తప్పులను సవరించుకోవాలని అన్నారు.

దరఖాస్తులోని లోపాలను సరిచేసుకోవాలి

మద్దిరాల : ప్రజాపాలన దరఖాస్తులోని లోపాలను సరిచేసుకోవాలని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజా పాలన దరఖాస్తులో తప్పులు ఉన్నవారు ప్రజా పాలన సేవ కేంద్రంలో సరి చేసుకోవాలని అన్నారు. అదే విధంగా గతంలో దరఖాస్తు చేసుకోని అర్హులకు ఈ సేవకేంద్రంలో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించినట్లు తెలిపారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీఓ రాజేష్, ఏపీఓ గుండు వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

అర్వపల్లి : గృహజ్యోతి, గ్యాస్ పథకాలకు ఇంకా అర్హులైన వారు ఉంటే వెంటనే మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవాకేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ డి. సందీప్‌కుమార్ కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మల్లెపాక నవీన్, సీఓలు సీహెచ్. సంతోష, రేణుక పాల్గొన్నారు.

సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మార్పులు, చేర్పులతోపాటు కొత్త దరఖాస్తులను స్వీకరించడం కోసం సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ నెల 4 నుంచి కొత్త దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నామని.. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

4 నుంచి దరఖాస్తుల స్వీకరణ

పెన్‌పహాడ్ : ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మార్పులు, చేర్పులు చేసుకునేందుకు, అలాగే కొత్త దరఖాస్తుల స్వీకరణకు సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 4వ తేదీ నుంచి కొత్త దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, సూపరింటెండెంట్ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల పరిరక్షణకు మరో ఉద్యమం


సమావేశంలో మాట్లాడుతున్న డేవిడ్‌రాజు

భానుపురి : రాజ్యాంగంతోపాటు రిజర్వేషన్ల పరిరక్షణకు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో మరో ఉద్యమం చేపడుదామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సాదే డేవిడ్‌రాజు, ఆంధ్ర బహుజన పార్టీ అధ్యక్షుడు పంతగాని రమేష్, మాలమహానాడు ఏపీ అధ్యక్షుడు జగడం సత్యనారాయణ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం, మాలమహానాడు తెలంగాణ అధ్యక్షుడు తళ్లమల్ల హసేన్ అన్నారు. శనివారం విజయవాడ అమరావతి రాజగృహంలో మాల మహానాడు జాతీయ కమిటీ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య, కుదర నాగేశ్వరరావు, మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుంద వెంకటేశ్వర్లు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ కెలవతి సుబ్రహ్మణ్యం, ఉత్తరాంధ్ర అధ్యక్షుడు గొల్ల ఈశ్వర్ రావు, యమాల చంద్రయ్య, ఎనర్ అశోక్, బొల్లెద్దు గోపయ్య బోయిల అఖిల్, గాజుల నర్సయ్య, సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా హంస వాహన సేవ


హంస వాహన సేవ నిర్వహిస్తున్న భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి హంస వాహన సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హంస వాహనంపై నర్సింహస్వామి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవిలు కొలువుదీరారు. ఈ సందర్భంగా భక్తులు తొలుత ఆలయంలో పూజలు చేసి అనంతరం స్వామి అమ్మవార్లు కొలువుదీరిన హంస వాహనాన్ని మాడ వీధులలో ప్రదక్షిణలు జరిపారు. అలాగే పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు హారతులిచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ఉత్సవానికి హాజరైన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ధర్మకర్తలు జేరుపోతుల సోమయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, కసుకు రేణుక, లక్ష్మాజీ, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్‌శర్మ, మాజీ జెడ్పీటీసీ కొరపెడత అవిలయ్య, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, స్వామి సేవకులు పాల్గొన్నారు.

సైన్స్‌ఫేర్‌తో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం


విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్టులను తిలకిస్తున్న డాక్టర్ రాంమూర్తి యాదవ్

సూర్యాపేటటౌన్ : సైన్స్‌ఫేర్‌తో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని ప్రముఖ వైద్యుడు డాక్టర్ వూర రాంమూర్తి యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ఎస్ స్కాలర్స్ స్కూల్‌లో సైన్స్ కార్నివల్(సైన్స్‌ఫేర్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాంమూర్తి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల ప్రాజెక్టులు సైన్స్ సత్యాలను వివరిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు ఎప్పుడూ ప్రశ్నించాలని, ప్రశ్నించడం ద్వారా విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. మూఢనమ్మకాలను నిర్మూలించడం కోసం ఇచ్చిన ప్రదర్శన ప్రజలను ఎంతో ఆలోచింప చేస్తుందన్నారు. సైన్స్‌ఫేర్‌లో లేజర్ లైట్‌తో విభిన్న ఆకృతులను ప్రదర్శించిన సింధు జ్యోత్స్నకు రూ.5వేలు బహుమానం అందజేశారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు రాంబాబు, శ్రవణ్‌కుమార్, వీరబోయిన లింగయ్య యాదవ్, ప్రిన్సిపల్ చీకూరి సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎల్‌బీ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ



ర్యాంకులు సాధించిన విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : చుక్కా లక్ష్మిబాయి(సీఎల్‌బీ) సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులు సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అన్ని తరగతుల్లో ర్యాంకులతో పాటు 50లోపు 102, 100 లోపు 230 ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. 5వ తరగతి నుంచి 1వ ర్యాంకు కె.రిత్విక్‌సాయి, 6వ ర్యాంకు కె.విఘ్నేష్, 8వ ర్యాంకు జి.సాయిలోకేష్, 6వ తరగతి నుంచి 2వ ర్యాంకు ఎస్.రేవంత్, 6వ ర్యాంకు కె.అభినవ్, 10వ ర్యాంకు ఎం.ప్రీతమ్ ఇమాన్యుయేల్, 7వ తరగతి నుంచి 2వ ర్యాంకు కె.శ్రీహర్ష, 8వ ర్యాంకు బి.కార్తికేయ, 8వ తరగతి నుంచి 8వ ర్యాంకు కె.దేవిప్రియ, 9వ ర్యాంకు పి.శ్రీశ్వాస, 10వ ర్యాంకు కె.కార్తికేయ శ్రీవాత్సవ్, 9వ తరగతి నుంచి 1వ ర్యాంకు వై.విశ్రాంత్, 4వ ర్యాంకు నాగప్రతీక్, 5వ ర్యాంకు ఎం.సాత్విక్, 10వ తరగతి నుంచి 1వ ర్యాంకు జి.శ్రీనిక సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ తదితరులు అభినందంచారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య ఆధ్వర్యంలో జరిగే ప్రతిష్టాత్మకమైన చుక్కా లక్ష్మీబాయి టాలెంట్ సెర్చ్ టెస్ట్‌లో జిల్లా కేంద్రంలోని సృజన కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం ఎం.శ్రీనివాస్, ఎం.రవికుమార్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఆయా తరగతులకు చెందిన బి.మానస సంయుక్త 2వ ర్యాంకు, కె.హ్రిశికేష్ 2వ ర్యాంకు, కె.హేమంత్ 4వ ర్యాంకు, భానుకార్తీక్ 7వ, ప్రశాంత్ 9వ, శివతేజ 10వ ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


అర్వపల్లి : కోడూరు పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు


ఆత్మకూర్(ఎస్) : మక్తాకొత్తగూడెంలో..

ఆత్మకూర్(ఎస్) : మక్తాకొత్తగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా శివాణి, కలెక్టర్‌గా జి.కార్తీక్, డిప్యూటీ కలెక్టర్‌గా పి. మురళి, జిల్లా విద్యాశాఖ అధికారిగా జి. వర్షిత, ఎంఈఓగా వి. పావని, ప్రధానోపాధ్యాయులుగా యామినితో పాటు పలువురు ఉపాధ్యాయులుగా వివిధ వేషధారణల్లో అలరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బి.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు డి.పద్మ, కె.వెంకన్న పాల్గొన్నారు.

అర్వపల్లి : కోడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వివిధ వేషధారణల్లో అలరించారు. ప్రతిభ చూపిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, మండల నోడల్ అధికారి డి.యల్లయ్య, మాజీ సర్పంచ్ గుయ్యని బాబు, హెచ్‌ఎం రాచకొండ ప్రభాకర్, లచ్చిరాం తండా పీఎస్ హెచ్‌ఎం కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సాయిలు, రాము, సైదులు పాల్గొన్నారు.

'సోలార్' రిజిస్ట్రేషన్లు ప్రారంభం

అర్వపల్లి : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ కార్యదర్శి గొని సురేష్ కోరారు. శనివారం అర్వపల్లి సబ్ పోస్టాఫీస్‌ను సందర్శించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం-సూర్య ఘర్ యోజన రిజిస్ట్రేషన్లను ప్రారంభించారు. పీఎం-సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనకు పోస్టాఫీస్‌లలో రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో రూ.1.80 లక్షలకు రూ. 78 వేలు సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల వినియోగదారులు పోస్టల్ సిబ్బందికి వివరాలు అందిస్తే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. ఆన్‌లైన్‌లో నమోదయ్యాక సోలార్ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తారని, అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు ఆయా గ్రామ పోస్టాఫీస్‌ల నందు సంప్రదించాలని సూచించారు.

దాతల సహకారం అభినందనీయం


సూర్యాపేట రూరల్ : కాసరబాద పాఠశాలలో మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న ఆర్డీఆర్


నూతనకల్ : సైకిళ్లు అందజేస్తున్న అధికారులు

సూర్యాపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు తమ వంతుగా సహకరించడం ఎంతో అభినందనీయమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కాసరబాద ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఆర్ఐ ఉప్పల కిరణ్‌కుమార్ రూ. 2లక్షలతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్గారెడ్డి, సింహ, నాయకులు కోతి గోపాల్‌రెడ్డి, సంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు అందజేత

నూతనకల్ : పేద విద్యార్థుల సంక్షేమం కోసం దాతలు కృషి చేయడం అభినందనీయమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులకు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. పాఠశాలకు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న పేద విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేసే విధంగా క్లబ్ నిర్వాహకులు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నోటరీ క్లబ్ నిర్వాహక సభ్యులు చురుకంటి పవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంఈఓ రాములు నాయక్, విఠల్‌రెడ్డి, యాస ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలి


తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొన్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : ఆదివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి చిలుకూరి మణిదీప్, సీహెచ్ఓ చరణ్ కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. మండలంలో 2,064 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నారని.. వీరికి 12 బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు.

తిరుమలగిరి : తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై శనివారం వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. 0-5 సంవత్సరాల పిల్లలకు 3వ తేదీన బూత్ స్థాయిలో, 4, 5 తేదీలలో ఇంటింటికీ వెళ్లి ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం : ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ కోరారు. పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పోలియో నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాజియా, ప్రధానోపాధ్యాయుడు వాసం ప్రభాకర్, ఏఎన్ఎం కళమ్మ, వైద్య సిబ్బంది, ఆశలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పల్లె దవాఖాన వైద్యాధికారి ప్రియాంక కోరారు. శనివారం చీదెళ్ల గ్రామంలో పల్స్ పోలియోపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ విధిగా పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మేకల రాజశేఖర్, ఉపాధ్యాయురాలు సరిత, ఆశా కార్యకర్తలు లీలావతి, నాగమణి, రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక


ఉద్యోగాలు సాధించిన వాలిటల్లా, నజియా

సూర్యాపేటటౌన్ : ఇటీవల ప్రకటించి గురుకుల ఉపాధ్యాయ ఫలితాల్లో నూతనకల్‌కు చెందిన భార్యభర్తలు ఒకేసారి టీజీటీ, పీజీటీ ఉద్యోగాలు సాధించారు. నూతనకల్‌కు చెందిన ఎండి.వాలిఉల్లా, నజియాలు భార్యభర్తలు. వీరు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉంటూ ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఓ వైపు ప్రైవేట్ స్కూల్‌లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ మరో వైపు ప్రభుత్వ ఉద్యోగం కోసం సాధన చేశారు. గురుకులాల్లో ఉద్యోగాల కోసం పరీక్ష రాశారు. భార్యభర్తలిద్దరికీ గురుకులాల్లో ఒకేసారి ఉద్యోగం వచ్చింది. భర్త ఎండి.వాలిఉల్లా పీజీటీ హిందీలో 5వ ర్యాంకు, భార్య నజియా టీజీటీ హిందీలో 10వ ర్యాంకు సాధించి కొలువులు సంపాదించారు.

తుంగతుర్తి : ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకులాల ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన తాటిపాముల గౌతమి టీజీటీ ఉద్యోగానికి ఎంపికైంది. ప్రస్తుతం ఈమె కేజీబీవీలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తోంది. ఆమె ఎంపిక పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబీకులు బోడ చంద్రయ్య-ధనమ్మల కూతురు సంధ్య ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించడంతో ఆమెను శనివారం జాజిరెడ్డిగూడెంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి రెంటాల కరుణకుమార్ ఘనంగా సన్మానించారు. పేదింటిలో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని ఒకేసారి మూడు ఉద్యోగాలు పొందడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బోడ ధనమ్మ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఉద్యోగాలకు ఎంపికైన పసునూర్ వాసి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో పసునూర్ గ్రామానికి చెందిన కమటం రజిని ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైంది. 2023 ఆగస్టులో ఆమె టీజీటీ, జేఎల్ గురుకుల పరీక్ష రాసింది. కాగా ఈమె గురుకుల బోర్డు ప్రకటించిన ఫలితాల్లో టీజీటీ, జేఎల్(ఫిజిక్స్) విభాగంలో ఉద్యోగాలకు ఎంపికైంది. రెండు ఉద్యోగాలు సాధించిన రజినికి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

నాగారం : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పాం పంటను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తుంగతుర్తి ప్రాంతీయ ఉద్యాన అధికారి వి.ప్రవంతి అన్నారు. శనివారం మండల పరిధిలోని వర్ధమానకోట గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను సందర్శించి మాట్లాడారు. నీటి వసతి ఉన్న రైతులు ఒక ఎకరం సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్‌పాం సాగు చేసుకోవచ్చని అన్నారు. ఆయిల్ పాం చెట్లను మూడేళ్లు పోషించినట్లయితే 25 నుంచి 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. పంట నాటిన నాలుగవ సంవత్సరం నుంచి పంట కోత మొదలై ప్రతి నెలా 8 నుంచి 10 టన్నుల పంట దిగుబడి వస్తుందన్నారు. ప్రభుత్వాలు అందించే సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ తుంగతుర్తి డివిజన్ జూనియర్ మేనేజర్ వి.శశికుమార్, క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు, డ్రిప్ కంపెనీ సిబ్బంది పసల సైదులు, మల్లేష్, అనిల్, రైతు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పరిశీలన

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు దరఖాస్తుల పరిశీలనలో బిజీ అయ్యారు. వివిధ రకాల భూ సమస్యలపై గతంలో పలుమార్లు రైతులు దరఖాస్తులు చేసుకున్నా కొన్నిసమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. కాగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం గతంలో చేసుకున్న దరఖాస్తుల పరిష్కారానికి ఆదేశించింది. మండల వ్యాప్తంగా 474 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహసీల్దార్ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ నెల 9వరకు దరఖాస్తులను పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు.

దాసరి వీరయ్యకు నివాళి

ఆత్మకూర్(ఎస్) : దాసరి వీరయ్య ఆశయాల సాధనకు పోరాడుదామని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. శనివారం ముక్కుడుదేవులపల్లి గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకుడు దాసరి వీరయ్య సంతాప సభను సామా నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, బొల్లెద్దు వెంకన్న, సీపీఐ (ఎంఎల్)నాయకులు బాలస్వామి, సీపీయూఎస్ఐ నాయకులు వెంకట యాదవ్, చామకూరి నరసయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, పోరెండ్ల దశరథ, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, మైబెల్లి, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మద్దిరాల : ముకుందాపురంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీని మండల అధ్యక్షుడు మామునూరి ఉపేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మీసాల ఎల్లేష్, ఉపాధ్యక్షులుగా కాసమ్ సతీష్, కొండ లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కారింగుల నరేష్, కార్యదర్శిగా సతీష్, కోశాధికారిగా ఉపేందర్ న్నికయ్యారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అర్వపల్లి : ఎస్ఆర్ఈజీఎస్ ద్వారా ఎమ్మెల్యే మందుల సామేలు మంజూరుచేసిన రూ.10 లక్షల నిధులతో ఎంపీపీ మన్నె రేణుక శనివారం అర్వపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, మేకల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.